క్లుప్తంగా

విరాళం



విరాళం అందిస్తున్న వెంకట్‌రామిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పోతులబోగూడ గ్రామంలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామిరెడ్డి గురువారం రూ.10 వేల విరాళం అందజేశారు. ఎస్సీ కాలనీలో పోచమ్మ గుడి నిర్మాణ పనులు ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. అందుకు సంబంధించి నిర్వాహకులకు చైర్మన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దాతల సహాయం వెలకట్టలేనిది

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థుల కోసం దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని దొంతి సర్పంచ్ ఫణిశశాంక్‌శర్మ అన్నారు. మండలంలోని దొంతి ఉన్నత పాఠశాలలోని 10 తరగతి విద్యార్థులకు శ్రీ కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యా ఉత్సవ్ పేరిట పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృదద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీకాంత్ రావు, హెచ్‌ఎం సోమకృష్ణ, నాయకులు శ్రీనివాస్, ఆనంద్, నారాయణరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని దానంపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఎన్నిక కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీఓ రఫిఖ్ ఉన్నీసా గురువారం తెలిపారు. గతంలో గ్రామ ఉపసర్పంచ్ మరణించడంతో ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేసేందుకు సమావేశం నిర్వహించగా, కోరం సభ్యులు హాజరుకాలేదు. దీంతో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తామని ఎంపీడీఓ వివరించారు.

పాఠశాలలో సైన్స్ ఫెయిర్

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని మోడల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్, క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన పరికరాలతో వైజ్ఞానిక అంశాలను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చిన్నశంకరంపేట(మెదక్): కలిసి చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందగా, తోటి విద్యార్థులు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు. గురువారం మండలంలోని సూరారం గ్రామ జెడ్పీపాఠశాల 2000–2001 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి సంద్రు పెంటయ్య 12 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న క్లాస్‌మెట్స్ పెంటయ్య కుటుంబ సభ్యులకు రూ. 50 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, పిట్ల యాదగిరి, మేకల కృష్ణ, సత్యనారాయణ, మెంతంగారి పాండు, ఎర్రం ప్రవీణ్, బండి కృష్ణ, అంజనేయులు, రఘుపతి, మల్లేశం, రమేశ్, నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్

తూప్రాన్: పట్టణంలోని 9వ వార్డు రావెల్లి గ్రామంలో సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, కౌన్సిలర్ రాజుతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ఏఈ సాయిరాంరెడ్డి, సత్యలింగం, ఐలేష్ యాదవ్, మల్లేశ్ యాదవ్, బాలేశ్, మల్లేశ్, శేఖర్ యాదవ్, పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల హర్షం

పెద్ద శంకరంపేట(మెదక్): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపడతున్న అభివృద్ధిని చూసి అన్ని రాష్ట్రాల్లో బీజేపీకి మెజార్టీ లభిస్తుందని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్‌కుమార్, బుగుడాల కృష్ణ, విశ్వనాథం, సురేష్ తదితరులున్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రల్లో బీజేపీ గెలుపుతో మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్, పట్టణ అధ్యక్షుడు రాజు, నాయకులు తదితరులున్నారు.

బస్తీ దవాఖానాను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



బస్తీదవాఖానాలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: బస్తీ దవాఖానాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గోల్కొండవీధి అంబేడ్కర్ కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానాను జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీపీ, షుగర్ పేషెంట్లకు ఎన్సీడి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకోసమే బస్తీ దవాఖానాను నిర్మించామన్నారు. ఈ దవాఖానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా 61మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, హవేళిఘనాపూర్ మండలంలోని 14మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. 58జీఓ కింద క్రమబద్ధీకరించిన భూముల అసైన్డ్ పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందునాయక్, ప్రోగ్రాం ఆఫీసర్స్ సుమిత్రరాణి, మాధూరి, నవీన్, జిల్లా ఉపవైద్యాధికారి అనిల్, అర్బన్ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ మణికంఠ, బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ వంశీ, వైద్య సిబ్బంది, కౌన్సిలర్ శేఖమ్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మున్సిపల్ కమిషనర్ జానకిరాంసాగర్, కౌన్సిలర్ ఆర్కె శ్రీనివాస్, జయరాజ్ పాల్గొన్నారు.

'హమాలీ పని కల్పించకుంటే ఉద్యమిస్తాం'



డిపో ఎదుట దీక్ష చేస్తున్న నిరుద్యోగులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని చిన్నఘనాపూర్ శివారులోని ఐఎంఎల్ డీపోలో హమాలీ పని కల్పించాలని ఆ గ్రామానికి చెందిన యువకులు నిరాహార దీక్షలు చేపట్టి నాలుగు నెలలు అవుతోంది. గురువారం దీక్షలో పాల్గొన్న యువకులు మాట్లాడుతూ.. డిపోలో హమాలీ పని చేసేందుకు మరో 60 మందికి అవకాశం ఉన్న సమస్య డిపో అధికారులు మాత్రం అవకాశం లేదంటూ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు తప్పుడు సమాచారం ఇస్తూ తమకు అన్యాయం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ విషయంలో డిపో మేనేజర్ స్పందించి పని కల్పించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని నిరుద్యోగులు హెచ్చరించారు.

ముందస్తు ప్రణాళికతో పనులు



కౌడిపల్లి(నర్సాపూర్): మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ సర్పంచ్ రాజేందర్

కౌడిపల్లి(నర్సాపూర్): ముందస్తు ప్రణాళికతో పనులను ఎంపిక చేశామని వెల్మకన్న గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ రాజేందర్ అనన్నారు. మండలంలోని వెల్మకన్నలో ఉపాధిహామీ పనుల కోసం గురువారం పనిప్రదేశంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ కాజిపేట రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో 2023–24 సంవత్సరానికి ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించేందుకు పనులను ఎంపిక చేశారు. కూలీలందరికీ 100 రోజులు పనులు కల్పించేందుకు చెరువు, కుంటల్లో పూడిక తీత, మట్టి రోడ్డు హరితహారం, పనులను ముందస్తు ప్రణాళికతో పనులను ఎంపిక చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యాలు, కూలీలు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రఫిఖ్ ఉన్నీసా ఈజీఎస్ సిబ్బందికి, గ్రామ కార్యదర్శులకు గురువారం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈజీఎస్, నర్సరీలు, పారిశుధ్యం పనులపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ సుధాకర్, ఆయా గ్రామాల కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధ్యాయులతో విద్యార్థులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేట ఉన్నత పాఠశాలలో ..



అల్లాదుర్గం(మెదక్): చిల్వెర జిల్లా పరిషత్ పాఠశాలలో..



చిన్నశంకరంపేట(మెదక్): రుద్రారం ప్రాథమిక పాఠశాలలో ..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అజ్జమర్రి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులు, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల విద్యార్థుల్లో ఎంఈఓగా అరవింద్, హెచ్‌ఎంగా శ్రీనిధి, ఉపాధ్యాయులుగా భూపాల్, బాల్‌రాజ్, అక్షిత్, వైష్ణవి, ఆవంతి, పావని, నవీన్, మణిదీప్, కావేరి, కీర్తనలు వ్యవహరించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన విద్యార్థులను హెచ్‌ఎం నరేశ్, ఉపాధ్యాయులు వెంకటకృష్ణ, కనకయ్య, షేక్‌మధార్, ఎస్‌ఎంసీ చైర్మన్ వీరాస్వామి అభినందించారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని చిల్వెర జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంగా మోహన్, ఎంఈఓగా రత్నకర్, డీఈఓ మనీష, కలెక్టర్‌గా ప్రీతి, ఉపాధ్యాయులుగా నరేశ్, పాండు, రాజశేఖర్, సంగమేశ్వర్, సాయికుమార్, రాజు, వైష్ణవి, కల్పన, అర్చన, శిరీష, అశోక్, నిఖితలు వ్యవహరించారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. బోధనలో ఉత్తమ రైతుబంధు కనపర్చిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం మహమ్మద్ ఖాజా అలీ బహుమతులను అందజేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు గోపాల్, లక్ష్మి, కల్పన, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రహదారి వెంట మొక్కలను సంరక్షించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో జాతీయ రహదారి వెంట నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ పుణ్యదాస్ తెలిపారు. గురువారం మండలంలోని రాయిలాపూర్‌లో జాతీయ రహదారి పక్కన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గతంలో నాటిన మొక్కలు చనిపోతే, కొత్తవి నాటాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని తెలిపారు. తునికి, హరిచంద్‌తండా, వెంకట్రావ్‌పేట, రాయిలాపూర్, నాగ్సాన్‌పల్లి, కొత్తచెరువు తండా, మహ్మద్‌నగర్, కౌడిపల్లి గ్రామాల వెంట ఉన్న జాతీయ రహదారిపై ఇరువైపుల మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సలీం తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రారంభం



నూతన సర్వీస్ బస్సు వద్ద గ్రామస్తులు

మనోహరాబాద్(తూప్రాన్): కొన్ని రోజులుగా విద్యార్థులకు, సామాన్యులకు బస్సు సౌకర్యం లేక ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయమై గ్రామస్తుల వినతి మేరకు మండలంలోని కాళ్ళకల్ నుంచి మేడ్చల్‌కు బస్సు సౌకర్యాన్ని ప్రారంభించినట్లు మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, కార్మికులకు వీలుగా ఉదయం 8.15 ని, సాయంత్రం 5.10 నిముషాలకు కాళ్లకల్ నుంచి మేడ్చల్‌కు నడుపుతామని తెలిపారు. ఈ సర్వీస్ సౌకర్యాన్ని స్థానికులు వినియోగించుకోవాలని కోరారు. కాగా గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు రాంచందర్, శ్రీశైలం నాయకులు గానుగు వెంకటేష్, డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు తదితరులు బస్సును ప్రారంభించారు.

మత్స్యకారులకు నైపుణ్య పరీక్షలు

రేగోడ్(మెదక్): మండలంలోని కొత్వాన్‌పల్లి గ్రామ పెద్ద చెరువులో మత్స్యకారులకు ఆ శాఖ జిల్లా అధికారి రజిని గురువారం నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. రేగోడ్, కొత్వాన్‌పల్లి, జగిర్యాల, మర్పల్లి, గజ్వాడ, చౌదర్‌పల్లితో పాటు పెద్దశంకరంపేట మండలంలోని కోలపల్లి గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాల కుల వృత్తులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రవీందర్, నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బసవేశ్వర్, ఉపాధ్యక్షుడు వెంకటేశం, సాయిలు, అంజయ్య పాల్గొన్నారు.

నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను నిరుపేదలకు కేటాయించాలని తహసీల్దార్ భిక్షపతికి పలువురు వినతిపత్రం గురువారం అందజేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **కేలండర్ ఆవిష్కరణ**

మెదక్‌జోన్: టీఎస్‌సీపీఎస్‌ఈయూ కేలండర్‌ను గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహా అధ్యక్షుడు దేవయ్య, నాయకులు ఎల్లం, చంద్రం, బట్టు నాగరాజు, బాలకిషన్, రజిని, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఇన్‌చార్జ్ సీఐగా గోపినాథ్**

మెదక్ మున్సిపాలిటీ: పట్టణ ఇన్‌చార్జ్ సీఐగా గోపినాథ్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఖదీర్ మృతి విషయంలో పట్టణ సీఐతో పాటు ఎస్‌ఐ, కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవడానికి వారిని బాధ్యతల నుంచి తప్పించారు. మెదక్ టాస్క్‌ఫోర్స్ సీఐగా ఉన్న గోపినాథ్ ప్రస్తుతం పట్టణ ఇన్‌చార్జ్ సీఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

◆ **సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శాలిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రామాయపల్లిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. 20 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, సర్పంచ్ పోచయ్య ప్రారంభించారు. గురువారం శాలిపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రామాయపల్లి గ్రామ నాయకులు సంజీవరెడ్డి, ఆనందం, మల్లేశం, రమేశ్, మిర్జాపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **ఉదయం రాజీనామా.. సాయంత్రం ఎంపీ బుజ్జగింపు..**

చేగుంట(తూప్రాన్): పార్టీ నాయకుల తీరుతో ఆగ్రహించిన బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంగళ్‌రావు ఉదయం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. దీంతో సాయంత్రం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి రాజీనామా విరమింపజేశారు. చేగుంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడి రాజీనామా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్ ఎంపీని చేగుంటకు రప్పించారు. కర్నాల్‌పల్లి వద్ద సమావేశం ఏర్పాటు చేసి వెంగళ్‌రావు రాజీనామా చేయాల్సిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండల నాయకుల నిర్ణయం మేరకు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేస్తానని, పార్టీ అంశాల్లో ఇతరుల జోక్యం ఉండకుండా చూస్తానని ఎంపీ హామీ ఇవ్వడంతో వెంగళ్‌రావు రాజీనామా విరమించుకున్నట్లు జెడ్పీటీసీ శ్రీనివాస్ పేర్కొన్నారు.

◆ **బీఆర్‌ఎస్‌లో చేరికలు**

చేగుంట(తూప్రాన్): మండలంలోని పొలంపల్లి గ్రామానికి చెందిన 14 మంది యువకులు బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు ఎంపీపీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి బీజేపీ నాయకులకు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి తీసుకున్నట్లు ఎంపీపీ తెలిపారు.

◆ **పరామర్శ**

శివ్వంపేట(నర్సాపూర్): ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గురువారం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని చెండి గ్రామ సర్పంచ్ ఉమా భర్త అనీల్‌ప్రసాద్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతన్ని పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గంటన్నగారి ప్రకాశ్, గోమారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి నాయనమ్మ మృతి చెందారు. దీంతో అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్



విజేత జట్టుకు బహుమతులను అందిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పైతర గ్రామంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న టీటీసీ పీఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ -1 పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. పైతర, కోనాపూర్, తుక్కాపూర్ గ్రామాలకు చెందిన యువకులు ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. గురువారం చివరి రోజు ఫైనల్ మ్యాచ్‌లో దిలెవన్ కింగ్స్ -ఆర్డీ వారియర్స్ పోటీ పడగా.. దిలెవన్ కింగ్స్ విజేతగా నిలిచింది. విజేత, రన్నరప్ జట్లకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ మంజుల, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు వాకిటి శశిధర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ యువజన అధ్యక్షుడు సంతోషరావు, ఎంపీటీసీ ఎల్లయ్య, రవితేజరెడ్డి, నాయకులు ఎల్లేశం, ఆంజనేయులు, శ్రీశైలం, కాశీనాథ్, పశుపతి, నాగరాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి ఆడపిల్లలకు వరం



చెక్కు అందిస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): కల్యాణలక్ష్మి పథకం ఆడపిల్లలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో 39 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేటలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళిపంతులు, సీనియర్ నాయకులు విగ్రాం వేణుగోపాల్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, సర్పంచ్‌లు సత్యనారాయణ, కుంట్ల రాములు, బూదెమ్మ, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, తహసీల్దార్ రణ్‌సింగ్, ఆర్‌ఐ.ప్రభాకర్, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, నాయకులు ఆర్‌ఎన్.సంతోష్, శంకర్‌గౌడ్, అశోక్, ఉప్పరి సాయిలు, యాకుబ్, రవీందర్, విఠల్‌గౌడ్, రాంచందర్, నారాయణ తదితరులున్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆయన ఆయా పనులను పరిశీలించి, పనులు సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్లకు మున్సిపల్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ మురళి తదితరులు ఉన్నారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి



రామాయంపేట(మెదక్): నార్సింగిలో రాస్తారోకో చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



చేగుంట(తూప్రాన్): చేగుంటలో ..

రామాయంపేట(మెదక్): గ్యాస్ ధరల పెంపుదలకు నిరసనగా మండల కేంద్రం నార్సింగిలోని జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సబిత, వైస్ ఎంపీపీ సుజాత, మండల అధ్యక్షుడు బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, సహకార సంఘం మాజీ చైర్మన్ తౌర్యానాయక్, టెలీకాం బోర్డు మాజీ సభ్యుడు రాజేశ్, ఇతర నాయకులు కుమ్మరి నర్సింలు, నరసింహాచారి, ప్రభాకర్, భాషానాయక్, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరను తగ్గించాలని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేగుంట గాంధీ చౌరస్తా వద్ద రస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ రస్తారోకోలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నెత్తిన భారం వేస్తూ, పెద్దలకు లబ్ధి చేకూరుస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, నాయకులు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు యాదగిరి, టెలికం బోర్డుమెంబర్ సత్యనారాయణ, సహకార సంఘం వైస్‌చైర్మన్ తానీషా, లక్ష్మణ్, జర్నల్‌సింగ్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



రైతు సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): రైతులు ఐక్యతతో సంఘాలు ఏర్పాటు చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి చెందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోమారం గ్రామంలో గురువారం రామేశ్వరం చండి రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెట్ కార్యాలయాలన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకలవ్య ఫౌండేషన్ చిన్నరైతుల వ్యాపార సహకార సంస్థ రైతుల కోసం గ్రామాల్లో సంఘల ఏర్పాటు కోసం చేస్తున్న కృషిని అభినందించారు. రైతుల సంఘంగా ఏర్పాటు ద్వారా సబ్సిడీపై ఎరువులు, వ్యవసాయ పరికరాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ.. రైతులు ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు పొందుతూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రాకేశ్ మాట్లాడుతూ.. 1350 చెల్లించి సంఘంలో సభ్యత నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి నర్సయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, రైతు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంధత్వ నివారణకే 'కంటివెలుగు'

వెల్దుర్తి(తూప్రాన్): అంధత్వ నివారణ కోసమే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుకునూర్ గ్రామంలో కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిబిరం నిర్వహిస్తున్న తీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, జిల్లా కో ఆప్షన్ మన్సూర్, సర్పంచ్‌లు ప్రీతిమహేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, భూమయ్య, నరేందర్‌రెడ్డి ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ నాగవర్ధన్ పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకొని, లబ్ధి పొందాలని ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం బహిరన్‌దిబ్బ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, సిబ్బంది కిష్టయ్య, భూమయ్య, నవనీత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని జగ్గంపేట గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ ప్రారంభించారు. సర్పంచ్ మాంతప్ప, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, వైద్యులు శ్రీలక్ష్మి, ఆదర్శ్, కార్యదర్శి యాదగిరి, నాయకులు పోచయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ మండలంలోని జక్కన్నపేట గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీఓ శ్రీరామ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఐకేపీ, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది ఉన్నారు.